05-01-2024 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి సమానముగా ఆత్మిక టీచర్ గా అవ్వండి. తండ్రి నుండి ఏదైతే చదువుకున్నారో, అది ఇతరులకు కూడా చదివించండి, ధారణ ఉన్నట్లయితే ఎవరికైనా అర్థం చేయించి చూపించండి"

ప్రశ్న:- ఏ విషయములో బాబాకు చలించని నిశ్చయము ఉంది? పిల్లలు కూడా అందులో అచంచలంగా అవ్వాలి?

జవాబు:- బాబాకు డ్రామాపై చలించని నిశ్చయము ఉంది. బాబా అంటారు - ఏదైతే గడిచిపోయిందో, అదంతా డ్రామా. కల్పక్రితం ఏదైతే చేసారో, అదే చేస్తారు. డ్రామా మిమ్మల్ని ఏ విషయంలోనూ కింద-మీద చేయనివ్వదు. కానీ ఇప్పటివరకూ పిల్లల అవస్థ ఈ విధంగా తయారవ్వలేదు, అందుకే వారి నోటి నుండి - ఇలా జరిగి ఉంటే ఇలా చేసేవారము, తెలిసి ఉంటే ఇలా చేసేవారము కాదు... అని వెలువడుతూ ఉంటుంది. బాబా అంటారు - గతించినదాని గురించి ఆలోచించకండి, ఇకముందు కోసం - ఇటువంటి పొరపాటు మళ్ళీ జరగకూడదు అని పురుషార్థము చేయండి.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తారు. తండ్రి స్వయంగా అంటారు - నేను ఎప్పుడైతే వస్తానో, అప్పుడు ఎవ్వరికీ తెలియదు ఎందుకంటే నేను గుప్తము. గర్భములో కూడా ఆత్మ ప్రవేశించినప్పుడు, అది ప్రవేశించినట్టు ఏమైనా తెలుస్తుందా. దాని తిథి, తారీఖును ఎవ్వరూ చెప్పలేరు. ఎప్పుడైతే గర్భము నుండి బయటకు వస్తారో, అప్పుడు ఆ తిథి, తారీఖు తెలుస్తుంది. కావున బాబా ప్రవేశించినటువంటి తిథి, తారీఖు గురించి కూడా తెలియదు - వారు ఎప్పుడు ప్రవేశించారు, రథములోకి ఎప్పుడు వచ్చారు - అసలేమీ అర్థం కాదు. ఎవరినైనా చూస్తే, వారు నషాలోకి వెళ్ళిపోయేవారు. ఏదో ప్రవేశించింది లేక ఏదో శక్తి వచ్చింది అని భావించేవాడిని. శక్తి ఎక్కడి నుండి వచ్చింది? నేనేమీ విశేషంగా జప-తపాదులవి చేయలేదు. దీనిని గుప్తము అని అంటారు. తిథి, తారీఖు ఏమీ లేవు. సూక్ష్మవతనము యొక్క స్థాపన కూడా ఎప్పుడు జరుగుతుంది, ఇదేమీ చెప్పలేరు. ముఖ్యమైన విషయము మన్మనాభవ. తండ్రి అంటారు - ఓ ఆత్మల్లారా, మీరు మీ తండ్రినైన నన్ను - మీరు వచ్చి పతితులను పావనంగా తయారుచేయండి, పావన ప్రపంచాన్ని తయారుచేయండి అని ఈ విధంగా పిలుస్తారు. తండ్రి అర్థం చేయిస్తారు - డ్రామా ప్లాన్ అనుసారంగా ఎప్పుడైతే నేను రావలసి ఉంటుందో, అప్పుడు మార్పు తప్పకుండా జరుగుతుంది. సత్యయుగము నుండి మొదలుకొని ఏదైతే గతించిందో, అది మళ్ళీ రిపీట్ అవుతుంది. సత్య-త్రేతాయుగాలు తప్పకుండా మళ్ళీ రిపీట్ అవుతాయి. క్షణ-క్షణము గడుస్తూ ఉంటుంది. కాలం కూడా గడుస్తూ ఉంటుంది. సత్యయుగము గతించిపోయింది అని అంటారు, కానీ దానిని చూడలేదు కదా. తండ్రి అర్థం చేయించారు - మీరు దానిని దాటివచ్చారు. మొట్టమొదట మీరే నా నుండి విడిపోయారు. కావున చింతన చేయాలి - ఏ విధముగా మనం 84 జన్మలు తీసుకున్నాము, మళ్ళీ వాటిని యథావిధిగా ఎలా తీసుకోవాల్సి ఉంటుంది అనగా సుఖము మరియు దుఃఖము యొక్క పాత్రను అభినయించవలసి ఉంటుంది. సత్యయుగములో సుఖము ఉంటుంది. ఇల్లు పాతగా అయినప్పుడు, అక్కడక్కడా పైకప్పు పడుతూ ఉంటుంది, ఇంకెక్కడో ఏదో జరుగుతూ ఉంటుంది. అప్పుడు దీనిని బాగుచేయాలి అన్న చింత పట్టుకుంటుంది. ఎప్పుడైతే బాగా పాతబడిపోతుందో, అప్పుడు ఇక ఆ ఇల్లు నివసించడానికి యోగ్యము కాదు అని భావించడం జరుగుతుంది. కొత్త ప్రపంచము గురించి ఇలా అనరు. ఇప్పుడు మీరు కొత్త ప్రపంచములోకి వెళ్ళేందుకు యోగ్యులుగా అవుతారు. ప్రతి వస్తువు మొదట కొత్తగా, ఆ తర్వాత పాతగా అవుతుంది.

ఇప్పుడు పిల్లలైన మీకు ఇది గుర్తుకు వస్తుంది, ఇంకెవ్వరూ ఈ విషయాలను అర్థం చేసుకోలేరు. గీత, రామాయణము మొదలైనవి వినిపిస్తూ ఉంటారు, అందులోనే బిజీగా ఉంటారు. మీరు, నేను కూడా ఈ వ్యాపారాలలోనే బిజీగా ఉండేవారము. ఇప్పుడు తండ్రి ఎంత వివేకవంతులుగా తయారుచేసారు. బాబా అంటారు - పిల్లలూ, ఇప్పుడు ఈ పాత ప్రపంచము అంతమవ్వనున్నది, మళ్ళీ కొత్త ప్రపంచములోకి వెళ్ళాలి. అలాగని అందరూ వెళ్తారని కాదు. అందరూ ముక్తిధామములో కూర్చుండిపోవడము అనేది కూడా నియమము కాదు, అలా జరిగితే ప్రళయం జరుగుతుంది. ఇది పాత ప్రపంచము మరియు కొత్త ప్రపంచము యొక్క ఎంతో కళ్యాణకారీ సంగమయుగము అని మీకు తెలుసు. ఇప్పుడు మార్పు జరగనున్నది, ఆ తర్వాత శాంతిధామములోకి వెళ్తారు. అక్కడ సుఖం యొక్క అనుభూతి అన్న విషయము కూడా ఏదీ ఉండదు. యజ్ఞములోనైతే విఘ్నాలు కలిగాయి, అవి కలుగుతూనే ఉంటాయి. కల్పం తర్వాత కూడా కలుగుతూనే ఉంటాయి. మీరు ఇప్పుడు దృఢంగా అయ్యారు. ఈ స్థాపన, వినాశనము అనేది చిన్న పనేమీ

కాదు. విఘ్నం ఏ విషయంలో కలుగుతుంది? తండ్రి అంటారు - కామము మహాశత్రువు, ఈ విషయముపైనే అత్యాచారాలు జరుగుతాయి. ద్రౌపది ఉదాహరణ కూడా ఉంది కదా. బ్రహ్మచర్యము విషయములోనే మొత్తం గొడవ అంతా ఉంది. సతోప్రధానము నుండి తమోప్రధానముగా తప్పకుండా అవ్వాలి. మెట్లు దిగాల్సిందే, ప్రపంచం తప్పకుండా పాతబడాల్సిందే. ఈ విషయాలన్నింటి గురించి మీరే అర్థం చేసుకుంటారు మరియు స్మరిస్తారు కూడా, అలాగే చదువుకుని చదివించాలి కూడా, టీచర్ గా అవ్వాలి. తప్పకుండా జ్ఞానము బుద్ధిలో ఉంది కావుననే చదువుకొని టీచర్ గా అవుతారు. మళ్ళీ టీచర్ నుండి ఎవరైతే నేర్చుకొని చురుకైనవారిగా అవుతారో, వారిని గవర్నమెంట్ పాస్ చేస్తుంది. మీరు కూడా టీచర్లే. తండ్రి మిమ్మల్ని టీచర్లుగా తయారుచేసారు. ఒక్క టీచర్ ఏమి చేయగలరు. మీరందరూ ఆత్మిక టీచర్లు. కావున బుద్ధిలో జ్ఞానం ఉండాలి. మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యే జ్ఞానము పూర్తిగా సరైనది.

ఇప్పుడు పిల్లలైన మీరు ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో, అంతగా లైట్ వస్తూ ఉంటుంది. మనుష్యులకు సాక్షాత్కారము జరుగుతూ ఉంటుంది ఎందుకంటే స్మృతి ద్వారానే ఆత్మ పవిత్రముగా అవుతుంది, అప్పుడు ఇంకెవరికైనా సాక్షాత్కారము కూడా జరుగగలదు. సహాయకుడైన తండ్రి కూడా కూర్చొని ఉన్నారు, తండ్రి ఎల్లప్పుడూ పిల్లలకు సహాయకుడు. చదువులో నంబరువారుగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ తమలో ఎంత ధారణ ఉంది అన్నది తమ బుద్ధి ద్వారా అర్థం చేసుకోగలరు. ఒకవేళ ధారణ ఉన్నట్లయితే ఎవరికైనా అర్థం చేయించి చూపించండి. ఇది ధనము వంటిది, ధనాన్ని ఇవ్వకపోతే వీరి వద్ద ధనము ఉంది అని ఎవరూ అంగీకరించరు కూడా. ధనాన్ని దానం చేస్తే మహాదానులు అని అంటారు. మహారథి అన్నా, మహావీర్ అన్నా విషయం ఒక్కటే. అందరూ ఒకే విధముగా అయితే ఉండలేరు. మీ వద్దకు ఎంత మంది వస్తారు. ఒక్కొక్కరితో కూర్చుని తల బాదుకుంటారా? వారు వార్తాపత్రికల ద్వారా ఎన్నో విషయాలను విన్నప్పుడు ఎంతో వేడిగా అయిపోతారు. మళ్ళీ ఎప్పుడైతే మీ వద్దకు వచ్చి వింటారో అప్పుడు - మేము పరమతముపై ఏమేమో చేసాము, ఇక్కడైతే చాలా బాగుంది అని అంటారు. ఒక్కొక్కరినీ సరిదిద్దడానికి కృషి చేయాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా ఎంత కృషి చేయాల్సి వచ్చింది. అయినా కానీ కొందరు మహారథులుగా, కొందరు గుర్రపు స్వారీ వారిగా, కొందరు పాదచారులు ఉన్నారు. ఇది డ్రామాలోని పాత్ర. చివరికి విజయము మీకే లభించనున్నదని మీకు తెలుసు. ఎవరైతే కల్పపూర్వము తయారయ్యారో వారే తయారవుతారు. పిల్లలు పురుషార్థము అయితే చేయాల్సిందే. అర్థం చేయించేందుకు ప్రయత్నించండి అని తండ్రి సలహాను ఇస్తారు. మొదటైతే శివబాబా మందిరములోకి వెళ్ళి సేవ చేయండి. వీరు ఎవరు, వీరిపై నీటితో ఎందుకు అభిషేకం చేస్తున్నారు అని మీరు అడుగవచ్చు. మీకు మంచి రీతిలో తెలుసు. బొగ్గులు తీసుకోవడానికి వెళ్ళి యజమానిగా అయి కూర్చుండిపోయారు అని అంటారు. ఈ ఉదాహరణ కూడా మీదే. మీరు మేల్కొలిపేందుకు వెళ్తారు. మీకు ఆహ్వానాన్ని ఇచ్చి పిలుస్తారు, అటువంటి ఆహ్వానము వస్తే సంతోషం కలగాలి. కాశీ మొదలైన స్థానాలలో పెద్ద-పెద్ద టైటిల్స్ ను ఇస్తారు. భక్తిలో ఎన్ని లెక్కలేనన్ని మందిరాలు ఉన్నాయి, అది కూడా ఒక వ్యాపారమే. ఎవరైనా మంచి స్త్రీని చూస్తే, ఆమెకు గీతను కంఠస్థము చేయించి ముందు పెడతారు, ఆ తర్వాత ఏ సంపాదనైతే జరుగుతుందో, అది వారికి లభిస్తుంది. వాస్తవానికి అందులో ఏమీ లేదు. మంత్ర-తంత్రాలు ఎంతగానో నేర్చుకుంటారు. అటువంటి స్థానాలకు వెళ్ళాలి. పిల్లలైన మీరు ఎప్పుడూ శాస్త్రాలలోని అర్థాల గురించి వాదించకూడదు. మీరు వెళ్ళి తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ముక్తి-జీవన్ముక్తిదాత ఒక్కరే, వారి మహిమను చేయాలి. వారు అంటారు - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేయండి. అంతేకానీ మన్మనాభవ అంటే అర్థము గంగలోకి వెళ్ళి స్నానం చేయమని కాదు. మామేకమ్ అనగా - నన్నొక్కరినే స్మృతి చేయండి అని అర్థము. నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను - నేను మిమ్మల్ని సర్వ పాపాల నుండి విముక్తులుగా చేస్తాను. ఎప్పటి నుండైతే రావణుడు వచ్చాడో, అప్పటి నుండి పాపాలు మొదలయ్యాయి. కావున ఉన్నత పదవిని పొందేందుకు ఎంతో పురుషార్థము చేయాలి. పదవి కొరకు మనుష్యులు రాత్రింబవళ్ళు ఎంతగా కష్టపడుతూ ఉంటారు, ఇది కూడా చదువు, ఇందులో పుస్తకాలు మొదలైనవాటిని తీసుకునే విషయమేమీ లేదు. 84 జన్మల చక్రమైతే బుద్ధిలోకి వచ్చేసింది. అదేమీ పెద్ద విషయము కాదు. ఒక్కొక్క జన్మ గురించి వివరాలను ఏమైనా చెప్తారా. 84 జన్మలు పూర్తయ్యాయి, ఇప్పుడు ఆత్మలమైన మనం తిరిగి ఇంటికి వెళ్ళాలి. ఆత్మ ఏదైతే పతితముగా అయ్యిందో, అది తప్పకుండా పావనముగా అవ్వాలి. నన్నొక్కరినే స్మృతి చేయమని అందరికీ చెప్తూ ఉండండి. బాబా, యోగములో ఉండలేకపోతున్నాము అని పిల్లలు అంటారు. అరే, నన్ను స్మృతి చేయండి అని మీకు సమ్ముఖముగా చెప్తున్నాను, మళ్ళీ యోగము అన్న పదాన్ని మీరు ఎందుకు వాడుతున్నారు. యోగము అని అనడం వలనే మీరు మర్చిపోతున్నారు కూడా. తండ్రిని స్మృతి చేయలేనివారు ఎవరు. లౌకిక తల్లిదండ్రులను ఎలా స్మృతి చేస్తారు, వీరు కూడా మాతా-పితయే కదా! వీరు కూడా చదువుకుంటున్నారు. సరస్వతి కూడా చదువుకుంటున్నారు. చదివించేవారు ఒక్క తండ్రే. మీరు ఎంతగా చదువుకుంటారో, అంతగా ఇతరులకు అర్థం చేయిస్తారు. తండ్రి అంటారు - పిల్లలూ, శాస్త్రాలు

చదవడము, జప-తపాదులు మొదలైనవి చేయడం ద్వారా నన్ను పొందలేరు, ఇక లాభమేముంది. మెట్లు అయితే దిగుతూనే వస్తారు.

మీకు శత్రువులు ఎవ్వరూ లేరు. అయినా కానీ పాపము మరియు పుణ్యము ఎలా జమ అవుతుంది అనేది మీరు అర్థం చేయించాలి. రావణ రాజ్యం ప్రారంభమైన తర్వాతనే మీరు పాపాలు చేయడం మొదలుపెట్టారు. కొంతమంది పిల్లలు ఎలా ఉన్నారంటే - వారికి కొత్త ప్రపంచము ఏమిటి, పాత ప్రపంచము ఏమిటి అని కూడా అర్థం చేయించడం రాదు. ఇప్పుడు తండ్రి అంటారు - అనంతమైన తండ్రిని స్మృతి చేయండి, వారే పతిత-పావనుడు. ఇక మీరు ఎక్కడికీ వెళ్ళవలసిన అవసరం లేదు. భక్తి మార్గంలో ఎల్లప్పుడూ కాళ్ళు ఇంటి నుండి బయటకు వెళ్తూనే ఉండేవి. పతి అతని స్త్రీతో - శ్రీకృష్ణుని చిత్రము ఇంట్లో కూడా ఉంది కదా, మళ్ళీ బయటకు ఎందుకు వెళ్తున్నావు, తేడా ఏముంది అని అంటారు. పతియే పరమేశ్వరుడు అన్నది కూడా నమ్మరు. భక్తి మార్గంలో మనుష్యులకు భావన కలగాలని చాలా దూర-దూరాలలో ఎత్తైన మందిరాలను నిర్మిస్తారు. మందిరాలలో ఎన్ని ఎదురుదెబ్బలు తింటారు అనేది మీరు అర్థం చేయిస్తారు, అది ఒక ఆచారముగా అయిపోయింది. తీర్థ యాత్రలు చేయడానికి శివకాశీకి వెళ్తారు, కానీ అందులో ప్రాప్తి ఏమీ ఉండదు. ఇప్పుడు మీకైతే తండ్రి శ్రీమతము లభిస్తుంది. మీరు ఎక్కడికీ వెళ్ళకూడదు. పతులకే పతి పరమేశ్వరుడు, వాస్తవానికి వారొక్కరే. వారినే మీ పతి, పెదనాన్న, మామయ్య అందరూ స్మృతి చేస్తారు, వారు పతి పరమేశ్వరుడు లేక పితా పరమేశ్వరుడు. వారు మీకు చెప్తున్నారు - నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. మీ జ్యోతి ఇప్పుడు వెలుగుతుంది కావున మీ నుండి మనుష్యులకు ప్రకాశము కనిపిస్తూ ఉంటుంది. కావున పిల్లల పేరు కూడా ప్రఖ్యాతమవ్వాలి. తండ్రి పిల్లల పేరును ప్రఖ్యాతము చేస్తారు కదా. సుదేశ్ బచ్చీ అర్థం చేయించడంలో చాలా చురుకైనవారు. వారు చాలా బాగా పురుషార్థం చేసారు కావున పాతవారికన్నా ముందుకు వెళ్ళారు. అలాగే ఇందులో కూడా ఎక్కువ పురుషార్థము చేసి ముందుకు వెళ్ళిపోతారు. మొత్తం అంతా పురుషార్థముపై ఆధారపడి ఉంది. హార్ట్ ఫెయిల్ అవ్వకూడదు. చివరిలో వచ్చినా కానీ క్షణములో జీవన్ముక్తిని పొందవచ్చు. రోజురోజుకూ అటువంటివారు ఎందరో వెలువడుతూ ఉంటారు. డ్రామాలో మీ విజయము యొక్క పాత్ర ఉండనే ఉంది. విఘ్నాలు కూడా రానున్నాయి. ఇంకే సత్సంగాలలో ఈ విధముగా విఘ్నాలు కలగవు. ఇక్కడ వికారాల విషయములోనే గొడవలు జరుగుతాయి. అమృతాన్ని వదిలి విషాన్ని ఎందుకు తీసుకోవాలి అన్న గాయనము కూడా ఉంది. జ్ఞానం ద్వారా ఒక్క దేవీ-దేవతా ధర్మము యొక్క స్థాపన జరుగుతుంది. సత్యయుగములో రావణ రాజ్యం ఉండదు. వివరణ ఎంత స్పష్టంగా ఉంది. రామ రాజ్యం పక్కనే రావణ రాజ్యాన్ని కూడా చూపించారు. మీరు సమయాన్ని కూడా చూపిస్తారు. ఇప్పుడిది సంగమము. ప్రపంచం మారుతుంది. స్థాపన, పాలన, వినాశనం చేయించేవారు ఒక్క తండ్రే. ఇది చాలా సహజమే కానీ ధారణ పూర్తిగా జరుగదు. మిగిలిన విషయాలన్నీ గుర్తుంటాయి కానీ జ్ఞాన-యోగాలను మర్చిపోతారు. మీరు ఉన్నతోన్నతుడైన భగవంతుని సంతానము. రోజురోజుకూ మీరు సుసంపన్నులుగా అవుతూ ఉంటారు. ధనము లభిస్తుంది కదా. ఖర్చులకు కూడా వస్తూ ఉంటుంది. బాబా అంటారు - హుండీ నిండుతూ ఉంటుంది. కల్పక్రితంలానే మీరు ఖర్చు చేస్తారు. డ్రామా తక్కువ-ఎక్కువ అవ్వనివ్వదు. డ్రామాపై బాబాకు చలించని నిశ్చయము ఉంది. ఏదైతే గతించిపోయిందో, అది డ్రామా. ఇలా జరిగి ఉంటే ఇది చేసేవారము కాదు అని అనకూడదు. కానీ ఇప్పుడింకా ఆ అవస్థ రాలేదు. ఏదో ఒకటి నోటి నుండి వచ్చేస్తుంది, తర్వాత ఫీల్ అవుతారు. బాబా అంటారు - గతించినదాని గురించి ఆలోచించకండి, ఇకముందు కోసం - ఇటువంటి పొరపాటు మళ్ళీ జరగకూడదు అని పురుషార్థము చేయండి, అందుకే బాబా - చార్టు వ్రాయండి అని చెప్తారు, ఇందులో ఎంతో కళ్యాణము ఉంది. బాబా ఒక వ్యక్తిని చూసారు, అతను తన మొత్తం జీవిత కథను వ్రాస్తూ ఉన్నారు, దాని ద్వారా అతని పిల్లలు నేర్చుకుంటారని అతను అనుకున్నారు. ఇక్కడ శ్రీమతముపై నడవడంలోనే కళ్యాణము ఉంది. ఇక్కడ అసత్యం కూడా నడవదు. నారదుని ఉదాహరణ ఉంది. చార్టు వ్రాయడం వలన ఎంతో లాభము ఉంది. బాబా ఆజ్ఞను ఇస్తారు కావున పిల్లలు ఆజ్ఞానుసారంగా నడుచుకోవాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞానాన్ని ధారణ చేసి ఇతరులకు అర్థం చేయించాలి. జ్ఞాన ధనాన్ని దానం చేసి మహాదానులుగా అవ్వాలి. ఎవరితోనూ శాస్త్రాలలోని అర్థాల గురించి వాదించకుండా తండ్రి యొక్క సత్యమైన పరిచయాన్ని ఇవ్వాలి.

2. మీరు గతించిన విషయాల గురించి ఆలోచించకూడదు. ఎటువంటి పురుషార్థం చేయాలంటే - ఇక ఎప్పుడూ కూడా పొరపాటు జరగకూడదు. మీ సత్యాతి-సత్యమైన చార్టును పెట్టుకోవాలి.

వరదానము:- యోగము ద్వారా ఉన్నతమైన స్థితిని అనుభవము చేసి డబల్ లైట్ ఫరిశ్తా భవ

రాజయోగీ పిల్లలైన మీరు యోగములో ఉన్నత స్థితిని అనుభవము చేస్తారు, హఠయోగులు కేవలం శరీరాన్ని పైకి లేపుతారు. మీరు ఎక్కడ ఉన్నా సరే ఉన్నతమైన స్థితిలో ఉంటారు, అందుకే యోగులు ఎత్తైన స్థానాలలో ఉంటారు అని అంటారు. మీ మనోస్థితి యొక్క స్థానము ఉన్నతమైనది, ఎందుకంటే డబల్ లైట్ గా అయ్యారు. ఆ మాటకొస్తే ఫరిశ్తాల పాదాలు భూమిపై నిలవవు అని కూడా అంటారు. ఫరిశ్తా అనగా వారి బుద్ధి రూపీ పాదము భూమిపై ఉండదు, దేహభానము ఉండదు. పాత ప్రపంచము పట్ల ఎటువంటి ఆకర్షణ ఉండదు.

స్లోగన్:- ఇప్పుడు ఆశీర్వాదాల ఖాతాను నిండుగా చేసుకున్నట్లయితే మీ చిత్రాల ద్వారా అందరికీ అనేక జన్మలకు ఆశీర్వాదాలు లభిస్తూ ఉంటాయి.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

ఫరిశ్తా స్థితిని అనుభవము చేయడానికి ఇప్పుడిప్పుడే శబ్దములోకి వస్తూ, చర్చించుకుంటూ, ఎటువంటి వాతావరణములో ఉన్నా కానీ క్షణములో సర్వ సంకల్పాలను ఆపుచేసి శబ్దానికి దూరంగా, అతీతమైన ఫరిశ్తా స్థితిలో స్థితులైపోండి. ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే ఫరిశ్తా అనగా శబ్దానికి దూరమైన అవ్యక్త సైలెన్స్ యొక్క అనుభూతి... ఈ అభ్యాసమే చివరి పరీక్షలో విజయులుగా చేస్తుంది.